'సీఎం బ్రేక్‌ఫాస్ట్' ప్రారంభం

- వేల్పూర్‌లో పథకాన్ని ప్రారంభించిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- ఆర్మూర్, బోధన్‌లో ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, షకీల్

వేల్పూర్/ఆర్మూర్/బోధన్, అక్టోబర్ 6: వేల్పూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 'సీఎం బ్రేక్ ఫాస్ట్' కార్యక్రమాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ వడ్డించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు శానిటరీ న్యాప్‌కిన్స్ అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో వినోద్‌కుమార్, జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, హెచ్ఎంలు, టీచర్లు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని రాంమందిర్ ఉన్నత పాఠశాలలో సీఎం అల్పాహారం పథకాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులకు స్వయంగా వడ్డించి వారితో కలిసి అల్పాహారం చేశారు. పట్టణంలోని రాంమందిర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినితా పవన్, వైస్ చైర్మన్ షేక్ మున్నా, కౌన్సిలర్లు ఆకుల రాము, గంగామోహన్‌చక్రు, బండారి ప్రసాద్, నర్సారెడ్డి, జనార్దన్‌రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజనరేందర్, సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్, అల్జాపూర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ నవనథపురం అధ్యక్షుడు మోహన్‌దాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, క్రీడావస్తువులు, వాలీబాల్స్, రింగ్‌లను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చలం, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ పట్టణం గాంధీనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఇడ్లీ టిఫిన్‌ను స్వయంగా పిల్లలకు వడ్డించారు. అనంతరం సభలో ఎమ్మెల్యే షకీల్ మాట్లాడారు. కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో రాజాగౌడ్, బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరావు దేశాయ్, బీఆర్ఎస్ బోధన్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, శివాలయం చైర్మన్ బీర్కూర్ బుజ్జి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహ్మాన్, కౌన్సిలర్లు కామేపల్లి సత్యం, ధూళిపాల పాల్, దూస్‌సింగ్, పాఠశాల హెచ్ఎం అలీమ్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, ఎంఈవో నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

కొనసాగుతున్న బతుకమ్మ చీరల పంపిణీ

రుద్రూర్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న పోచారం సురేందర్‌రెడ్డి, నాయకులు

ఎడపల్లి లో చీరలను పంపిణీ చేస్తున్న జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితా యాదవ్

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 6 : బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం సరఫరా చేసిన బతుకమ్మ చీరలను జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు శుక్రవారం పంపిణీ చేశారు. రుద్రూర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, జడ్పీటీసీ నారోజి గంగారాం, ఎంపీపీ అక్కపల్లి సుజాతా నాగేందర్, మోస్రాలో జడ్పీటీసీ గుత్ప విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ పిట్ల ఉమా శ్రీరాములు, జక్రాన్‌పల్లి మండలం కేశ్‌పల్లిలో సర్పంచ్ మైదం మహేశ్వర్, సిరికొండ మండలంలోని తూంపల్లిలో జడ్పీటీసీ మాన్‌సింగ్, సర్పంచ్ బాలమణీ మల్లేశ్, ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లిలో వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, మల్లాపూర్‌లో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. చందూర్ మండలంలోని లక్ష్మాపూర్‌లో సర్పంచ్ సత్యనారాయణ, వర్నిలో జడ్పీటీసీ బర్దావల్ హరిదాస్ పంపిణీ చేశారు. కమ్మర్‌పల్లి మండలంలోని గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీలు, మహిళా ప్రజాప్రతినిధులు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితా యాదవ్ పంపిణీ చేశారు. మోర్తాడ్ మండలం సుంకెట్ గ్రామంలో జడ్పీటీసీ బద్దం రవి పంనిణీని ప్రారంభించారు. బోధన్ మండలం, సాలూర మండలాల్లోని అన్ని గ్రామాల్లో చీరలను ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేశారు. నవీపేట మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీవో సయ్యద్ సాజీద్‌తో కలిసి ఎంపీపీ సంగెం శ్రీనివాస్ పంపిణీ చేశారు. రెంజల్ మండలంలోని నీలా, బోర్గాం, తాడ్‌బిలోలి తదితర గ్రామాల్లో చీరలను సర్పంచులు లలిత రాఘవేందర్, వాణి, సునీత, రెంజల్ విండో చైర్మన్ మొహినుద్దీన్, ఎంపీటీసీలు రుక్మిణి, లక్ష్మి తదితరులు అందజేశారు. మాక్లూర్ మండలంలోని అడవిమామిడిపల్లిలో సర్పంచ్ చింత మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డీసీ గంగాధర్, పుణ్యరాజ్, శేఖర్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కల్లడిలో వైస్ ఎంపీపీ సుక్కి సుజాతా సుధాకర్, ఉప సర్పంచ్ మనీశ్‌గౌడ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ రమేశ్ పంపిణీ చేశారు.

స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

ఎడపల్లి, అక్టోబర్06: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితా యాదవ్ స్పోర్ట్ కిట్లను శుక్రవారం మండలంలోని జీపీ కార్యదర్శులకు అందజేశారు. వారు మాట్లాడుతూ.. శారీరకంగా మానసికంగా ఎదగడానికి క్రీడలు ఎంతో దోహద పడుతాయని సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి యువత కోసం స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపాల కృష్ణ, మంగళ్‌పాడ్ సర్పంచ్ హన్మాండ్లు, ఎంపీటీసీ వనజానాగరాజు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భీమ్‌గల్ మండలంలోని 69 మంది గిరిజనులకు భీమ్‌గల్ ఎంపీడీవో కార్యాలయంలో పోడు భూముల పట్టాలను శుక్రవారం ఎంపీపీ ఆర్మూర్ మహేశ్, జడ్పీటీపీ చౌట్‌పల్లి రవి పంపిణీ చేశారు. 176.24ఎకరాల భూమికి సంబంధించిన పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. – భీమ్‌గల్,అక్టోబర్ 6

శ్రీ చక్రేశ్వర శివమందిరంలో హుండీ లెక్కింపు

శక్కర్‌నగర్, అక్టోబర్ 6: బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివమందిరంలో శుక్రవారం దేవాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో హుండీల ఆదాయాన్ని లెక్కించారు. శ్రావణ మాసం సందర్భంగా భక్తులు వేసిన నగదును దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ కమల పర్యవేక్షణలో, ఈవో శ్రీరాం రవీందర్ గుప్త, జూనియర్ అసిస్టెంట్ రాములు, దేవాలయ కమిటీ చైర్మన్ బీర్కూర్ శంకర్ (బుజ్జి) ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీల ద్వారా రూ. 2,18,154 ఆదాయం రాగా, అందులో 1947వ సంవత్సరానికి చెందిన ఒక రూపాయి కాయిన్లు జార్జి 6 కింగ్ ఎంపరర్ చిత్రపటంతో ముద్రించినవి సుమారు 20 వరకు వచ్చాయి. కార్యక్రమంలో ఆలయ పూజారి మహేశ్ పాఠక్, సిబ్బంది పాల్గొన్నారు.

మినీవాటర్ ట్యాంకు ప్రారంభం

బాల్కొండ, అక్టోబర్ 6: కిసాన్‌నగర్ గ్రామంలో పోచమ్మ ఆలయం వద్ద గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు లక్ష రూపాయలతో ఏర్పాటు చేసిన మినీవాటర్ ట్యాంకును సర్పంచ్ మానేటి తులసీ నాగభూషణం శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. నిధులు మంజూరు చేయించిన మంత్రి ప్రశాంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చించు శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులకు భూమిపూజ

ముప్కాల్, అక్టోబర్ 6: మండలంలోని నాగంపేట్‌లో గురడిరెడ్డి కమ్యూనిటీ భవన నిర్మాణానికి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఇటీల రూ.6 లక్షలు మంజూరు చేయడంతో శుక్రవారం ఎంపీపీ సామ పద్మా వెంకట్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్, సర్పంచ్ కాశిరెడ్డి రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి..

నందిపేట్, అక్టోబర్6: మండల కేంద్రంలోని ఈద్గా ప్రహరీ నిర్మాణ పనులకు ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తన నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయించారని ఎంపీపీ అన్నారు. ఖుద్వాన్‌పూర్ సొసైటీ చైర్మన్ కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు..

బాల్కొండ, అక్టోబర్ 6: మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో జడ్పీటీసీ డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి హైమాస్ట్ లైట్ల ఏర్పాటు పనులకు ప్రజాప్రతినిధులు శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వనజా గోవర్ధన్‌గౌడ్, జడ్పీటీసీ లావణ్యా వెంకటేశ్, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, ఉపసర్పంచ్ న్యావనంది రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోచంపాడ్ గ్రామంలో ..

మెండోరా, అక్టోబర్ 6: పోచంపాడ్ గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసేందుకు సర్పంచ్ మిస్బా ఉద్దీన్ శుక్రవారం భూమిపూజ చేశారు. బస్టాండ్, జడ్పీహెచ్ఎస్, చర్చి, శివాలయం వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే షకీల్‌కు సన్మానం

శక్కర్‌నగర్, అక్టోబర్ 6: మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘ నాయకులు, పెద్దలు శుక్రవారం బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఎడపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ.5లక్షలు, ఇటీవల నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయ ప్రహరీ నిర్మాణానికి రూ. 5లక్షలు మంజూరు చేయడంపై హర్ష వ్యక్తం శారు. ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మెల శ్రీనివాస్ ముదిరాజ్, సున్నం గంగాధర్, అల్లం శ్రీనివాస్, మనోజ్, గణపతి, నర్సయ్య, దిల్‌సుఖ్‌రాం పాల్గొన్నారు.

ఎస్సైకి ..

కమ్మర్‌పల్లి, అక్టోబర్ 6: కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన మండల కేంద్రానికి చెందిన యువకులు శుక్రవారం ఎస్సై రాజశేఖర్‌ను సన్మానించారు. ఫిజికల్ ఈవెంట్స్ ప్రిపరేషన్ సమయంలో తమకు సౌకర్యాలు కల్పించి ఎంతగానో ప్రోత్సహించారని ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.

కానిస్టేబుల్‌గా ఎంపికైన యువతకు సన్మానం

ముప్కాల్, అక్టోబర్6: మండలంలో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులను శుక్రవరం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై భాస్కరా చారి సన్మానించారు.పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సాధించారని అభినందించారు.క్రమశిక్షణతో ఉద్యోగం చేసుకుంటూ విధి నిర్వహణలో విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.

రైతుబీమా చెక్కు అందజేత

మోర్తాడ్, అక్టోబర్6: సుంకెట్ గ్రామంలో గ్రామానికి చెందిన రైతు ఒడ్డెం గంగాధర్ మృతి చెందగా బాధిత కుటుంబానికి శుక్రవారం రైతుబీమా రూ.5లక్షల చెక్కును జడ్పీటీసీ బద్దంరవి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న లైసెన్స్‌ల జారీ ప్రక్రియ

శక్కర్‌నగర్, అక్టోబర్ 6: బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆధ్వర్యంలో గత నెల నిర్వహించిన ఉచిత లైసెన్స్ మేళాలో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు లర్నింగ్ లైసెన్స్‌ల కోసం ఎంవీఐ కార్యాలయానికి వస్తున్నారు. నిర్వాహకులు శంకర్ గౌడ్, రవిశంకర్ గౌడ్‌తోపాటు పలువురు అభ్యర్థులకు దగ్గరుండి లైసెన్స్‌లు ఇప్పిస్తున్నారు. శుక్రవారం ఎంవీఐ కార్యాలయానికి ఉచిత లైసెన్స్‌లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తరలివచ్చారు.

ఇండ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

ఏర్గట్ల, అక్టోబర్ 6 : ప్రజలు ఇండ్ల పరిసరాను శుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీటి నిల్వ లేకుండా చూడాలని మండల వైద్యాధికారిణి ప్రసన్న ప్రియ అన్నారు. మండల కేంద్రంలో ఆమె వైద్య సిబ్బందింతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించి వివరాలు సేకరించారు. దోమ కాటుతో వ్యాధులు ప్రబలుతాయని, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

బాల్కొండ, అక్టోబర్ 6: మండలంలోని రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ లోన్స్ పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఇస్తున్నట్లు పశు వైద్యాధికారి డాక్టర్ గౌతమ్ తెలిపారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు (పశు పోషణ వైద్య అవసరాల కోసం) బ్యాంకు రూ.1,60,000 రుణం అందుతుందని పేర్కొన్నారు. రైతులు మండల పశు వైద్య దరఖాస్తులు కార్యాలయంలో చేసుకోవాలన్నారు.